ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.01.04.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల వివాదాస్పద భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నాయని - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.
2. కంచ గచ్చిబౌలి భూ సమస్యపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ రోజు ఢిల్లీలో కోరారు.
3. వక్ఫ్ సవరణ బిల్లు ఎవరి ఆస్తిని జప్తు చేయడానికి ఉద్దేశించింది కాదని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.
4. కరీంనగర్ జిల్లా శాతవాహన విశ్వవిద్యాలం పరిధిలో - లా కాలేజీకి అనుమతి ఇవ్వాలని - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి - బండి సంజయ్ కుమార్ - ఢిల్లీలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి - అర్జున్ మేఘ్వాల్ కు విజ్ఞప్తి చేశారు.

------------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలోని కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్య హక్కులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానివేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ... ఈ భూమి పై రాష్ట్ర హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో వేసిన పిటిషన్లపై పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులు దక్కించుకుందన్నారు. ఈ భూమిలో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీకి చెందినది కాదని పేర్కొన్నారు.

**---------------- బైట్ పొన్నం ప్రభాకర్ -----------------**

**పిటిసి,రాజన్న సిరిసిల్ల**

----------------------------

**BJP**

బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, నగేష్ తో సహా బీజేపీ ఎంపీల బృందం - కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి **HCU** భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కోరినట్లు - పార్టీ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ భూముల పర్యావరణ ప్రాముఖ్యతను ఎంపీలు ఆ ప్రకటనలో వివరిస్తూ.. దాదాపు 700 రకాల ఔషధ మొక్కలు, 220 జాతుల పక్షులకు నిలయంగా ఉన్నాయని, హైదరాబాద్ పర్యావరణ సమతుల్యతకు ఈ భూములు చాలా ముఖ్యమైనవని పేర్కొన్నారు.

భూములను రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులుగా మార్చడం వల్ల, సహజ వారసత్వ సంపద కోల్పోవడమే కాకుండా ప్రైవేట్ సంస్థలకు భారీ ఆర్థిక లాభాలు వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**PN**

--------------------------------

**HCU**

కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయనున్న 400 ఎకరాల భూమిని సందర్శించేందుకు హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి వెళ్లాలనుకున్న బీజేపీ నాయకులను హైదర్ గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పోలీసులు ఈ ఉదయం అడ్డుకున్నారు. BJLP నాయకుడు మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ఆ పార్టీ నాయకులు HCU ను సందర్శించాలనుకున్నారు. కొంతమంది బీజేపీ నాయకులను MLA క్వార్టర్స్ లో అదుపులోకి తీసుకున్నారు, పాయల్ శంకర్, ధన్‌పాల్ సూర్యనారాయణతో సహా ఇతరులను BJP కార్యాలయానికి తరలించారు. కంచ గచ్చిబౌలిలో చెట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ BRS విద్యార్థి నాయకులు కూడా KBR పార్క్ లో నిరసన తెలిపారు.

**PTC/HYD**

---------------------------

**PIL**

కంచ గచ్చిబౌలిలోని భూములకు సంబంధించి - తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వాటా ఫౌండేషన్ – ఈ భూమిని నేషనల్ పార్కుగా ప్రకటించాలని -

ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారా కోర్టును కోరింది. పిటిషనర్ తరపున వాదించిన న్యాయవాదులు - దీనిని అత్యవసర కేసుగా భావించి, విచారణ జరపాలని కోరారు. కాగా ఈ కేసును - రేపు విచారించడానికి హైకోర్టు అంగీకరించింది.

**DESK**

**--------------------------**

**JOSHI-WAQF**

వక్ఫ్ సవరణ బిల్లు - ఎవరి ఆస్తిని జప్తు చేయడానికి ప్రయత్నించడం లేదని, న్యాయం చేయడానికి ఉద్దేశించబడిందని - కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ మంత్రి... బిల్లుపై ప్రతిపక్షాలు - ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు.

**---------- BYTE JOSHI -----------------**

ఇలా ఉండగా కాంగ్రెస్ ఎంపీ ఉజ్వల్ రామన్ మాట్లాడుతూ.. బిల్లుపై విస్తృతమైన చర్చ జరగాలని, దానిని తొందరపడి ఆమోదించకూడదని అన్నారు.

**NSD**

**-----------------------------**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

**SLBC**

నాగర్ కర్నూల్ జిల్లా దొమ్మలపెంట వద్ద SLBC సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న మరో ఆరుగురిని గుర్తించడం కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మానవ అవశేషాలు ఉన్న ప్రదేశాలను గుర్తించేందుకు కడావర్ శునకాలను రంగంలోకి దింపారు. అయినప్పటికి ఎటువంటి ఫలితం లేకపోవడంతో సహాయక బృందాలు తమ ప్రయత్నాలను నిలిపివేశాయి. రెస్క్యూ ఆపరేషన్ల పురోగతిని అంచనా వేయడానికి ప్రత్యేక అధికారి శివ శంకర్ లోథేటి ఈరోజు పరిస్థితిని సమీక్షించారు. సమావేశంలో, రెస్క్యూ ప్రయత్నాలకు ఆటంకం కలిగించే ఉక్కు, ఇనుప శిధిలాలను తొలగించడానికి తీసుకుంటున్న సమగ్ర చర్యలను శివ శంకర్ వివరించారు.

**PTC/NK**

---------------------

**కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీకి అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కోరారు.  ఢిల్లీలో కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.  శాతవాహన వర్సిటీ పరిధిలో వచ్చే విద్యా

సంవత్సరానికి గాను 120 మంది విద్యార్థులతో లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి గతంలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

**PTC**

-------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూలీలకు వేసవి అలవెన్స్ల కింద 7 రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వనున్నది. దీంతో ప్రస్తుతం 300 రూపాయలుగా ఉన్న దినసరి కూలి 307 రూపాయయలకు పెరిగింది. ఈ పెరుగుదల ఈరోజు నుంచి అమల్లోకి రానుందని అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ముల్కా అరుణ తెలిపారు. పెరిగిన రోజు వారి వేతనం అమలవుతుండడంతో పలువురు ఉపాధి కూలీలు మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

---------- **బైట్** ---------------

**పీటీసీ**

----------------------------

**WEATHER**

రానున్న ఐదు రోజుల్లో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని - వాతావరణ కేంద్రం తెలిపింది, రాబోయే ఏడు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గత 24 గంటల్లో రాష్ట్రంలో

పొడి వాతావరణం నెలకొంది. నిన్న ఆదిలాబాద్‌లో అత్యధికంగా 41.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైందని ఆ శాఖ తెలిపింది.

**PN**

-----------------------------

**IPL**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో భాగంగా లక్నోలోని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు, పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడుతుంది. మార్చి 27న హైదరాబాద్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పై విజయం సాధించిన తర్వాత లక్నో జట్టు - ఈ సీజన్‌లో తమ సొంత గడ్డపై తొలి విజయం సాధించాలని చూస్తోంది.

**SDP**

---------------------

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... గంధమల్ల జలాశయాన్ని నిర్మించి లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామని, నెల రోజుల్లో గంధమల్ల జలయశం పనులు ప్రారంభిస్తామని అన్నారు.

**పీటీసీ/యాదాద్రి భువనగిరి**

-------------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 1ST APRIL, 2025**

**SDP:HR** **(Released at 16:34)** **PAGE NO: 01**

**HCU:** The Police deployed at the MLA quarters in Hyderguda prevented Bharatiya Janata Party (BJP) leaders from visiting the University of Hyderabad to see developments on the 400 acres of land at Kancha Gachibowli under Rangareddy district to be auctioned by the State government. The BJP planned to visit the UoH under the leadership of BJLP leader Maheshwar Reddy. Some BJP leaders were detained at MLA Quarters, while others, including Payal Shankar and Dhanpal Suryanarayana were shifted to BJP office. The BRS student leaders also staged a protest at KBR Park, opposing clearance of greenery at Kancha Gachibowli. They extended solidarity with students and created awareness of the adverse impact of Congress government's decision to sell lands. Tension prevailed at Hyderabad Central University (HCU) as a large number of students staged protests demanding protection of Kancha Gachibowli lands. The protesters gathered at the main gate of university and raised slogans. Amid the unrest, leaders from BJYM, ABVP, and Left parties attempted to enter university but were stopped by the police. Police detained several protesters and shifted them to police stations. The situation remains tense as student groups continue

to express their discontent over the handling of the land dispute. PTC/HYD 17

**BJP:** BJP Telangana president and Union Minister Kishan Reddy led a delegation of BJP MPs including Union Minister Bandi Sanjay, Konda Vishweshwar Reddy, Etala Rajender, Dharmapuri Aravind and Nagesh met Union Human Resource Development Minister Dharmendra Pradhan to seek his intervention, a party statement today. The MPs highlighted the ecological significance of these lands, which house around 700 species of medicinal plants and 220 species of birds, making them vital for Hyderabad's environmental balance. They expressed concerns that converting the lands into real estate projects would lead to loss of natural heritage while generating massive financial gains for private entities. The BJP leaders also pointed out that students of the University of Hyderabad (UoH) and citizens of Hyderabad are opposing State government's decision to auction the lands. The delegation urged Union Minister to take immediate action to protect ecologically sensitive areas and prevent commercial exploitation. PN 13

**WEATHER:** Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Telangana during the next five days. Meteorological Centre in its daily weather report said today, light to moderate rain or thundershowers is likely to occur at isolated places in the State during the next seven days. Dry weather prevailed in Telangana during the last 24 hours. The highest maximum temperature of 41.3 degrees Celsius was recorded at Adilabad in Telangana yesterday, the report added. PN 7

PIL: A PIL has been filed in Telangana High Court regarding the status of land in Kancha Gachibowli. The Vata Foundation, through a public interest litigation urged court to designate the vicinity as a National park. Lawyers representing the petitioner argued for an expedited

hearing, citing urgency of matter. The High Court has agreed to hear the case tomorrow. DESK 5

JOSHI-WAQF: Union Minister Pralhad Joshi today said Waqf Amendment Bill does not seek to confiscate anyone's property. He added that it is intended to give justice. While speaking to the media outside Parliament, Joshi accused the opposition of misleading people on the Bill. (SOUND BITES- Joshi Meanwhile, Congress MP Ujjwal Raman said elaborate discussion must be held on the Bill and it should not be passed in haste. NSD 6

IPL: In today's IPL match, Lucknow Super Giants (LSG) will be facing off against Punjab Kings (PBKS) in a home match at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow. LSG will be looking to grab their first home win of the season after wrapping up a sensational away victory over Sunrisers Hyderabad (SRH) on 27th of March in Hyderabad. SDP 5

SLBC: Despite rigorous rescue operations and coordinated efforts, six of the eight workers who were still missing after the accident at SLBC tunnel at Dommalapenta in Nagarkurnool district, remain untraced. Cadaver dogs were deployed again to identify potential locations of human remains, but their findings did not yield any results, leaving rescue teams at a standstill. In a fresh attempt to assess progress of the rescue operations, Special Officer Siva Shankar Lotheti reviewed situation today. During the meeting, Lotheti described the exhaustive measures being undertaken to clear steel and iron debris hampering rescue efforts. He said the coordinated teamwork between Central and State agencies is crucial to the operation. PTC/NK 10

**PONNAM:** State BC Welfare Minister Ponnam Prabhakar clarified that the State Government has full title rights on the land in question at Kanch Gachibowli. Speaking to the media at Rajanna Sircilla district, the

Minister further clarified that the Congress government previously filed petitions in High Court and Supreme Court and got the title of land in its favour. He said any issue with regard to land will lead to Contempt of Court. PTC/RJNC(URDU)(SOUND BITE)6

HEADLINES

1. State BC Welfare Minister Ponnam Prabhakar clarifies State Government has full title rights on the land in question at Kanch Gachibowli at Hyderabad Central University.

2. Union Minister Kishan Reddy seeks intervention of Union Minister for HRD Dharmendra Pradhan on Kancha Gachabowli land issue.

3. Union Minister Pralhad Joshi says Waqf Amendment Bill does not seek to confiscate anyone's property.

4. Despite rigorous rescue operations and coordinated efforts, six of the eight workers still missing in SLBC tunnel accident in Nagarkurnool district, remain untraced.

ORDER

PONNAM – BJP – HCU – PIL - JOSHI WAQF -

BREAK

BANDI – MAHESH GOUD – SLBC – KAVITHA – WEATHER – IPL – RS SOLAR PLANT – OTHER ITEMS IF ANY….